ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 26.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశం ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుంది.

2. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించే లక్ష్యాన్ని చేరుకునే దిశ లో భారత్ వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

3. **3.** గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన 131 మందికి కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది.

4. **4.** న్యూజిలాండ్ తో నిన్న రాత్రి జరిగిన మూడవ టి20 మ్యాచ్ లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

**REPUBLIC DAY PARADE**

భారతదేశం ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుంది. న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్ నుండి ఈ వేడుకలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతికి నాయకత్వం వహిస్తారు. గణతంత్ర దినోత్సవ కవాతు ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై దాదాపు 90 నిమిషాల పాటు కొనసాగుతుంది. కర్తవ్య పథ్‌లో జరిగే గణతంత్ర దినోత్సవ కవాతు భారతదేశ సాంస్కృతిక వైవిధ్యం , సైనిక పరాక్రమం ప్రత్యేక సమ్మేళనం. ఈ సంవత్సరం ఇతివృత్తం స్వతంత్ర కా మంత్రం: వందేమాతరం , సమృద్ధి కా మంత్రం: ఆత్మనిర్భర్ భారత్. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం

ఉంచడంతో గణతంత్ర దినోత్సవ కవాతు ప్రారంభమవుతుంది. సాయుధ దళాలు , పారా మిలిటరీ దళాలు, సహాయక పౌర దళాలు , NCC, NSS యూనిట్లతో కూడిన ఉత్సవ కవాతు గౌరవ వందనం స్వీకరిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కర్తవ్య పథ్‌కు చేరుకుంటారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షు డు ఆంటోనియో కోస్టా , యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ కవాతులో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ కవాతులో వివిధ రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు , విభాగాల నుండి 30 శకటాలు ప్రదర్శనలో ఉంటాయి. ఈ శకటాలు 150 సంవత్సరాల వందేమాతరం గీతాన్ని , వివిధ రంగాలలో వేగవంతమైన దేశ పురోగతితో ప్రత్యేకమైన మిశ్రమాన్ని ప్రదర్శిస్తాయి. త్రివిధ దళాల శకటం ఆపరేషన్ సిందూర్: సమష్టి తత్వం తో విజయాన్ని ప్రతిబింబిస్తుంది, ఇది భారత సైన్యం, భారత నావికాదళం, భారత వైమానిక దళం సమిష్టి బలం, ఐక్యత ఏకీకరణను సూచిస్తుంది.

NSD

**PADMA AWARDS:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. దేశంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన 131 మందిని పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. అందులో 5 పద్మ విభూషణ్ లు, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. కళారంగంలో బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు , సామాజిక సేవా రంగంలో వి.ఎస్. అచ్యుతానందన్ కు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించారు. సామాజిక సేవా రంగంలో కె.టి.థామస్, కళా రంగంలో ఎన్.రాజమ్, సాహిత్యం రంగంలో పి.నారాయణన్ పద్మ విభూషణ్ అవార్డులకు ఎంపికయ్యారు. సాహిత్యం, విద్యారంగంలో కర్ణాటకకు చెందిన అంకె గౌడ, వైద్యంలో మహారాష్ట్రకు చెందిన అర్మిద ఫెర్నాండేజ్, క్రీడల్లో మధ్యప్రదేశ్ కు చెందిన భగ్వాదాస్ రాయిక్వర్, సమాజ సేవలో చత్తీస్ ఘడ్ కు చెందిన బుద్రి తాటి, జమ్మూ కాశ్మీర్ కు చెందిన బిజ్ లాల్ బాట్ పద్మ పురస్కారాలకు ఎంపికయ్యారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమ విభాగానికి సంబంధించి తెలంగాణకు చెందిన మామిడి రామారెడ్డి, పరిశోధన విభాగంలో సీసీఎంబీ శాస్త్రవేత్త కుమారస్వామి తంగరాజు పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు . ఆంధ్రప్రదేశ్ నుంచి ఇండియన్-అమెరికన్ రేడియేషన్

ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడి కి పద్మభూషణ్, సినీ నటులు రాజేంద్రప్రసాద్, మురళీ మోహన్, లకు వెంపటి కుటుంబ శాస్త్రి , మరణానంతరం జి. బాలకృష్ణ ప్రసాద్ లకు పద్మశ్రీ పురస్కారాలు లభించాయి. పద్మ అవార్డు గ్రహీతలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అభినందించారు.

NSD

**రాష్ట్రపతి**

దేశ ఆర్థిక భవితవ్యాన్ని తీర్చిదిద్దే ప్రయాణంలో ఆత్మ నిర్భరత స్వదేశీ మార్గదర్శక సూత్రాలుగా ఉన్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు . భౌగోళిక వేదిక పైన మనదేశంలో ని యువ పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు శాస్త్రవేత్తలు వృత్తి నిపుణులు దేశ ఉనికిని చాటుతున్నార ని పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈనాడు అతి పెద్ద సంఖ్యలో యువజనులు స్వయం ఉపాధి ద్వారా ప్రశంసనీయమైన అనేక విజయగాథలను రచిస్తున్నార ని తెలిపారు . భౌగోళికంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ నిరంతరాయంగా ఆర్థికవృద్ధికి పెరుగుదలను నమోదు చేస్తోందని.. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించాలన్న లక్ష్యాన్ని సమీప భవిష్యత్తులో చేరుకునే దిశగా ముందుకి సాగుతుం దని చెప్పారు.

**S/B - PREZ - GST**

గత ఏడాది మన దేశం ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడులు జరిపిన విషయాన్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. రక్షణ రంగంలో మన ఆత్మ నిర్భరత ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మక విజయానికి దోహదం చేసిందని పేర్కొన్నారు.

NSD

## PREZ- AWARDS

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 70 మంది సాయుధ దళాల సిబ్బందికి శౌర్య పురస్కారాలను ఆమోదించారు . ఇందులో ఆరు మరణానంతర అవార్డులు కూడా ఉన్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను దేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్రతో సత్కరించారు. మేజర్ అర్ష్‌దీప్ సింగ్ ,

నాయబ్ సుబేదార్ దోలేశ్వర్ సుబ్బ సింగ్, గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ లకు కీర్తి చక్రాలు ప్రదానం చేయబడ్డాయి.

NSD

**EU LEADERS VISIT:**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా , యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లను కలిశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ఇద్దరు నేతలు చేయనున్న చర్చలు భారతదేశం - యూరోపియన్ యూనియన్ సంబంధాలలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయని డాక్టర్ జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్ లో విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశ పర్యటన కోసం నిన్న న్యూఢిల్లీకి చేరుకున్న యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాకు కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్, సమాచార, సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద స్వాగతం పలికారు.

NSD

**MANN KI BAAT:**

భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థగా మారిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కృత్రిమ మేధ , అంతరిక్షం, న్యూక్లియర్ ఇంధనం, సెమీ కండక్టర్లు, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ... ఇలా విభిన్న రంగాల్లో ఈ స్టార్టప్ లు దేశ ఖ్యాతిని ఇనుమడింప జేస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి తన మనసులోని మాటను ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ లో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ.. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని , ప్రపంచమంతా మనవైపు చూస్తున్న నేపథ్యంలో నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని , నాణ్యతపై ఎవరూ రాజీ పడొద్దని కోరారు.

**బైట్ - ఎంకెబి స్టార్ట్-అప్ ఇండియా, క్వాలిటీ**

వచ్చే నెలలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ లో ప్రస్తావించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులు ఈ శిఖరాగ్ర సమావేశంలో

పాల్గొంటున్నారని,  కృత్రిమ మేధ విషయంలో భారతదేశం సాధించిన పురోగతి , విజయాలను ప్రపంచానికి ఈ సదస్సు తెలుపుతుందని ప్రధాని అన్నారు.

**బైట్ - ఎంకెబి ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్**

**NSD**

**PM-HM-PADMA**

దేశానికి విశిష్ట సేవలందించిన పద్మ అవార్డు గ్రహీతలందరికీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ , కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభినందనలు తెలిపారు. వివిధ రంగాలలో అవార్డు గ్రహీతల ప్రతిభ , అంకితభావం, సేవలు సమాజ నిర్మాణాన్ని సుసంపన్నం చేస్తున్నాయని ప్రధానమంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ గౌరవం తరతరాలకు స్ఫూర్తినిచ్చే నిబద్ధత , ప్రతిభా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ లో పద్మ అవార్డు గ్రహీతలను అభినందించారు. వీరు సామాజిక చైతన్యానికి మార్గదర్శకులని , తమ అసాధారణ విజయాలు , ఆవిష్కరణలు, అవిశ్రాంత కృషి తో విభిన్న రంగాలలో దేశ పురోగతికి దోహదం చేశారని అమిత్ షా అన్నారు. లక్షలాది మందిని సామాజిక చైతన్యం దిశగా అడుగు వేసేందుకు ప్రేరణ ఇస్తూ జాతి నిర్మాణ స్ఫూర్తిని బలోపేతం చేసే సాధనంగా పద్మ పురస్కారాలను మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికతను ఈ అవార్డులు ప్రతిబింబిస్తున్నాయని హోం మంత్రి పేర్కొన్నారు.

NSD

## CRICKET T20:

న్యూజిలాండ్ తో ఐదు మ్యాచ్‌ల T20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా నిన్న రాత్రి గౌహతిలో జరిగిన మూడవ మ్యాచ్ లో భారత్, న్యూజిలాండ్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు సిరీస్‌లో 3-0 ఆధిక్యంలో ఉంది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో , భారత్ కేవలం 10 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి స్కోరును ఛేదించింది. అభిషేక్ శర్మ 20 బంతుల్లో 68 పరుగులు చేయగా , కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 57 పరుగులు చేశారు. ప్లేయర్

ఆఫ్ ది మ్యాచ్‌గా జస్ప్రీత్ బుమ్రా ఎంపికయ్యారు.

NSD

The Nation celebrates its 77th Republic Day today. President Droupadi Murmu will lead the Nation in celebrating the Day from Kartavya Path in New Delhi. The Republic Day parade will start at 10:30 AM and run for a duration of around 90 minutes. Our Correspondent has filed this report:

**[V/C - PALLAVI- 56 SECS]**

"***The theme this year is 'Swatantrata ka Mantra: Vande Mataram' and 'Samriddhi ka Mantra: Aatmanirbhar Bharat'. The Parade will start with Prime Minister Narendra Modi laying a wreath at the National War Memorial. President Droupadi Murmu will receive salute during a ceremonial march past, which will include units from the Armed Forces, Para Military Forces, Auxiliary Civil Forces, NCC and NSS. President of the European Council Antonio Costa and the President of the European Commission Ursula von der Leyen will be the Chief Guest at the parade. Thirty tableaux from various States, Union Territories, and Central Government Ministries and Departments will be showcased during the parade. The event will conclude with a flypast by 29 aircrafts, including Rafale, Su-30, C-295, Mig-29, Apache, among others., Pallavi Parmar for Akashvani News, Delhi.***"

**<><><>**

President Droupadi Murmu highlighted that in the journey of shaping the country's economic destiny, Atmanirbharata and Swadeshi are the guiding principles. Addressing the nation on the eve of the 77th Republic Day, the President lauded India's young entrepreneurs, sportspersons, scientists and professionals for energising the nation and making their mark globally. President Murmu also noted that despite global uncertainties, India is recording sustained economic growth. She said the country is the world's fastest-growing major economy and is moving towards becoming the third-largest economy in the near future.

**[S/B - PREZ - GST - 31 SECS]**

Urging everyone to work together with the spirit of 'Nation First', President Murmu said Republic Day is an opportunity to strengthen the feeling of patriotism. She noted that India's self-reliance in defence

powered the historic success of Operation Sindoor.

**<><><>**

President Droupadi Murmu approved gallantry awards for 70 Armed Forces personnel, including six posthumous awards, on the eve of the 77th Republic Day. IAF Group Captain Shubhanshu Shukla, who made history by becoming the first Indian to visit the International Space Station, has been honoured with the Ashoka Chakra, the country's highest peacetime gallantry award. The President has also approved 301 military decorations for the Armed Forces and other personnel. On the eve, the President also approved 98 Mentioned-in-Despatches to the Armed Forces personnel, including five posthumous.

**<><><>**

The Government has announced 131 Padma awards for year 2026. The awards comprises five Padma Vibhushan, 13 Padma Bhushan and 113 Padma Shri. Among the awardees, 19 are women and 16 honours are being conferred posthumously. The list of Padma Bhushan awardees includes playback singer Alka Yagnik, former Uttarakhand Chief Minister Bhagat Singh Koshyari, Kallipatti Ramasamy Palaniswamy from Tamil Nadu, and Malayalam actor Mammootty from Kerala.Prime Minister Narendra Modi and Union Home Minister Amit Shah have congratulated all the Padma Awardees for their outstanding contributions to the nation.

**<><><>**

External Affairs Minister Dr S Jaishankar called on President of the European Council Antonio Luis Santos da Costa and the President of the European Commission, Ursula von der Leyen in New Delhi yesterday. In a social media post, Dr Jaishankar expressed confidence that the upcoming discussions of two leaders with Prime Minister Narendra Modi would herald a new chapter in India- European Union relations. Dr Jaishankar also had productive conversation with Vice-President of the European Commission Kajja Kallas. Dr Jaishankar said that during the meet, two sides agreed on intensifying their exchanges and taking forward the cooperative agenda.

**<><><>**

**TRIPTI EP-I 25.01.2026**

**REV. PM-HM PADMA**

Prime Minister Narendra Modi and Union Home Minister Amit Shah have congratulated all the Padma Awardees for their outstanding

contributions to the nation. The Prime Minister has said that the excellence, dedication and service of the awardees across diverse fields enrich the fabric of society. He noted that the honour reflects the spirit of commitment and excellence that continues to inspire generations.

Union Home Minister Amit Shah said that Padma Award recipients are torchbearers of social change who, through exceptional accomplishments, game-changing innovations, and tireless commitment, have driven national progress across diverse fields. He noted that the awards reflect Prime Minister Narendra Modi's vision of transforming the People's Padma into a means of strengthening the spirit of nation-building by inspiring millions to pursue the path of positive social change.

**<><><>ANKIT/ROHAN2101**

In Cricket, India registered a crushing eight-wicket victory over New Zealand in the third T-20 of the five-match series at the ACA Stadium, Barsapara in Guwahati last night. The Suryakumar Yadav-led Men in Blue have now taken an unassailable 3-0 lead in the series.

Chasing the target, India overhauled the total for the loss of two wickets in just 10 overs. Abhishek Sharma smashed 68 off 20 balls, while captain Suryakumar Yadav struck 57 off 26 deliveries. Abhishek Sharma also entered the record books, scoring the second-fastest T-20 International half-century by an Indian, reaching the milestone in 14 balls. The fourth T20 will be played in Visakhapatnam on Wednesday.